# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 93 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 1 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## టెర్రర్ మాడ్యూల్ గుట్టురట్టు..

### ఐఎస్ఐతో సంబంధాలున్న ముగ్గురి అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 30 (నమస్తే ఉదయం) పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐతో సంబంధాలు కొనసాగిస్తున్న ముగ్గురిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఆదివారంనాడు అరెస్టు చేశారు. నార్త్ ఇండియాలో ఉంటున్న ఈ ముగ్గురికి ఐఎస్ఐ అసోయేటెడ్ టెర్రరిస్ట్ షెహజాద్ భట్టీతో సంబంధాలున్నట్టు అధికారులు తెలిపారు. అరెస్టయిన వారిలో ఒకరిని పంజాబ్‌కు చెందిన హరగుణ్‌ప్రీత్ సింగ్‌గా, రెండవ వ్యక్తిని మధ్యప్రదేశ్‌లోని దాటియాకు చెందిన వికాస్ ప్రజాపతిగా, మూడవ వ్యక్తిని ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌కు చెందిన ఆరిఫ్‌గా గుర్తించారు. 'పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ షెహజాద్ భట్టి నేతృత్వంలోని టెర్రర్ మాడ్యూల్‌ను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఛేదించారు. ముగ్గురిని అరెస్టు చేశాం' అని అడిషనల్ ఎస్పీ (స్పెషల్ సెల్) ప్రమోద్ కమార్ కుష్వాహ తెలిపారు.

### బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకే

# విజన్ డాక్యుమెంట్

### డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

### డిసెంబర్ 9వ తేదీన విజన్ డాక్యుమెంట్ విడుదల: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే ఉదయం)

అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పారదర్శక విధానలతో అద్భుతమైన పాలసీని జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేసినట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలుకు విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేశామని, విజన్ డాక్యుమెంట్-2047లో రెండు ప్రధాన అంశాలుగా విజన్, స్ట్రాటజీ ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలని పేర్కొన్నారు. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. విజన్ డాక్యుమెంట్‌లో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఐఎస్‌బీ, నీతిఆయోగ్ సంస్థల సహకారంతో విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు.



ప్రణాళికమైన అభివృద్ధికి చర్యలు : గ్రేటర్ హైదరాబాద్‌లో 4 రకాలుగా స్థానిక సంస్థల పాలన జరిగేదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను 3 విభాగాలుగా విభజించుకున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలపై ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలని ఆయన పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో సంక్షోభాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని విమానాశ్రయాలు వస్తాయి : కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నామని, దీన్ని యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని

..మిగతా 2లో



### శీతాకాల పార్లమెంట్ సమావేశాలు..

## అఖిలపక్ష సమావేశం భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 30 (నమస్తే ఉదయం)

శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఆదివారం, నవంబర్ 30వతేదీ అఖిలపక్షం సమావేశమైంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకారం అందించాలని ప్రభుత్వం రాజకీయ పక్షాల నేతలను కోరనుంది. అధ్యక్షతన ఉదయం 11 గంటలకు పార్లమెంట్ అనెక్స్‌లో జరిగే ఈ సమావేశానికి పలు పార్టీల నేతలు హాజరయ్యారు. బీజేపీ నుంచి రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా హాజరుకాగా, కాంగ్రెస్ నుంచి గౌరవ్ గొగాయ్, జై రాం రమేష్, ప్రమోద్ తివారీలు హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ నుంచి ఎంపీ మిథున్ రెడ్డి హాజరయ్యారు. ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభల కార్యకలాపాల్లో పూర్తిగా పాల్గొని సహకరించాలని, శక్తివంతమైన పార్లమెంటరీ వ్యవస్థను నిర్మించడంలో సహాయపడాలని కిరణ్ రిజిజు శనివారం విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రారంభమయ్యే సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సమావేశాల్లో అణుశక్తి, ఉన్నత విద్య, కార్పొరేట్ చట్టం, సెక్యూరిటీల మార్కెట్‌కు సంబంధించిన 10 కీలక బిల్లులను కూడా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. మరోపక్క తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకించేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఓటరు సవరణ ప్రక్రియను తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబడుతోంది. కేంద్రం నిధుల విడుదలలో తమపట్ల వివక్షతో ఉందని తమిళనాడు ప్రభుత్వం విమర్శలు గుప్పిస్తోంది. ఢిల్లీ కాలుష్యంపై కాంగ్రెస్, ఆప్‌లు పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేస్తున్నాయి.

## మన్ కీ బాత్‌లో కరీంనగర్ కళాకృతుల ప్రస్తావన



న్యూఢిల్లీ, నవంబర్ 30 (నమస్తే ఉదయం)

మన్ కీ బాత్.. ప్రధాని మోదీ ప్రజలతో మమేకమయ్యే రేడియో ప్రోగ్రాం.. దేశంలో అత్యంత ప్రజాదారణ పొందిన వేదిక కూడా. ఈ ప్రోగ్రాంలో ప్రధాని మోదీ ప్రజలతో దేశాభివృద్ధి, సామాజిక విలువలు, జాతీయ చైతన్యం వంటి అంశాలపై ప్రజలతో తన ఆలోచన లను పంచుకుంటున్నారు. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రసారం అవుతూ.. కోట్లాది మంది భారతీయుల హృదయాలను గెలుచుకుంది. ఎప్పటిలాగే ప్రధాని మోదీ తన 128వ మన్ కీ బాత్ ప్రోగ్రాం ను ఆదివారం (నవంబర్ 30) న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని కరీంనగర్ ప్రస్తావన తెచ్చారు ప్రధాని మోదీ. కరీంనగర్ లో తయారైన సాంప్రదాయ కళాకృతులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. కరీంనగర్ కళాకృతులన వివిధ దేశాల ప్రధాన మంత్రులకు బహుకరించానని మోదీ తెలిపారు. కరీంనగర్ లో ప్రసిద్ధి చెందిన సాంప్రదాయ సిల్వర్ తో తయారైన బుద్ధుడు ప్రతిమను జపాన్ ప్రధానికి, సంప్రదాయ పూల ఆకృతితో ఉన్న సిల్వర్ మిర్రర్ ను ఇటలీ ప్రధానికి బహుకరించానని ప్రధాని మోదీ చెప్పారు. గత ఎపిసోడ్ (అక్టోబర్ 22 న) లో ప్రధాని మోదీ భారత గిరిజన నాయకుల స్ఫూర్తిదాయక జీవితాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావిస్తూ, ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. కొమురం భీం గిరిజన సమాజంలో ఓ స్ఫూర్తిదాయక దీప్తి అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్ ధైర్యం.. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఓ కీలక అధ్యాయమని మోదీ గుర్తు చేశారు.

### లొంగిపోయిన

## 37 మంది మావోలు

### 27 మందిపై రూ.65 లక్షల రివార్డు



దంతెవాడ,నవంబర్ 30 (నమస్తే ఉదయం)

హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టులు భారీ సంఖ్యలో లొంగిపోతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం 37 మంది మావోయి స్టులు లొంగిపోయారు. దంతెవాడ ఎస్పీ ఆఫీస్‌లో మావోయిస్టులు లొంగిపోవడం గమనార్హం. లొంగిపోయిన 37 మంది మావోయి స్టుల్లో 27 మంది మావోయిస్టులపై రూ.65 లక్షల రివార్డు ఉంది. లొంగిపోయిన 37 మంది మావోయిస్టుల్లో 12 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన వాళ్లలో కుమాలీ అలియా స్ అనితా మందావి, గీతా అలియాస్ లక్ష్మీ మద్కం, రంజన్ అలి యాస్ సోమా మందావి, భీమా అలియాస్ జహ్రాజ్ కల్మూ కూడా ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు 50 వేల తక్షణ ప్రోత్సాహక నగదుతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, వ్యవసాయంపై ఆసక్తి ఉన్నవారికి అగ్రికల్చరల్ ల్యాండ్ కూడా ప్రభుత్వం కేటాయించనుంది. ఛత్తీస్‌గఢ్‌లో గత 23 నెలల్లో 2 వేల 200 మంది మావోయిస్టులు సరెండర్ అయినట్లు పోలీసులు తెలిపారు. మన దేశంలో మావోయిజాన్ని 2026 మార్చి నాటికి తుడిచిపెట్టేయాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి ఉంటుందని కేంద్ర హోం మంత్రి

..మిగతా 2లో



### ఏపీ వైపు దూసుకొస్తున్న

## దిత్వా తుఫాన్

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే ఉదయం)

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర శ్రీలంక మీదుగా కొనసాగుతున్న దిత్వా తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తరం వైపుకు కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది ప్రస్తుతానికి కారైకల్ కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ., చెన్నైకి 330 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. తుపాను ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ రేపు తెల్లవారుజామునకు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణకోస్తాంధ్ర తీరాల సమీపంలోకి చేరుకునే అవకాశం ఉందన్నారు. తమిళనాడు-పుదుచ్చేరి తీరప్రాంతం నుండి నైరుతి బంగాళాఖాతం వైపు శనివారం అర్ధరాత్రి నాటికి 60 కి.మీ, రేపు ఉదయానికి 50 కి.మీ, సాయంత్రానికి 25 కి.మీ కనీస దూరంలో కేంద్రీకృతమై ఉండే అవకాశం ఉందని వివరించారు. మత్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

### దేశ చరిత్రలోనే

## అతిపెద్ద భూ కుంభకోణం

### రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ





హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖను రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ(ఎ×బ్యూ)ను ఆయన "స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాలలో ఒకటి"గా అభివర్ణించారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగించిందని, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ అధిష్టానానికి తెలుసా, లేకుంటే తెలిసి కావాలని మౌనంగా ఉన్నదా అని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఈ అవినీతి విధానం కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడాని వీలు కల్పిస్తుందని, దీనివల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని కేటీఆర్ తన లేఖలో వివరించారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన మరియు దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర కీలకం


టిఓడబ్ల్యూజే నాలుగో మహాసభల్లో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్


మహాసభలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ


జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర సంఘం అధ్యక్షులు విరాహత్ అలీ

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30(నమస్తే ఉదయం)ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉండే జర్నలిస్టులు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.ఆదివారం గద్వాలలోని వజ్రా అభినందన్ బ్యాంకిట్ హాల్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట (టీయుడబ్ల్యూజే) జిల్లా నాలుగవ మహాసభలకు ఎస్పీ శ్రీనివాస్ రావు తో కలిసి కలెక్టర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా విశ్వసనీయ వార్తలతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయడం వలన ప్రభుత్వ యంత్రాంగం కూడా వాటిపై స్పందించి తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా ఒక విషయాన్ని వక్రీకరించి రాస్తే ప్రజల నమ్మకాన్ని కోల్పోవాల్సి వస్తుందని, నిజాలను రాసినప్పుడే మీడియాకు గౌరవం ఉంటుందన్నారు. తాను యుపిఎస్సి పరీక్షలకు సాధన చేసేటప్పుడు ప్రతిరోజు ఉదయాన్నే న్యూస్ పేపర్స్ చదవడం వలన తన వ్యక్తిత్వాన్ని, ఆలోచన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ప్రతినిత్యం పత్రికల్లో వచ్చే ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకోవడం వలన పోటీ పరీక్షల్లో అడిగే కరెంట్ అఫైర్స్ లో ఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చని పేర్కొన్నారు. టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వివిధ సందర్భాల్లో సెమినార్లు, శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని, ఫలితంగా జర్నలిస్టులు తమ వృత్తిలో మరింత ప్రతిభ చాటుతారు అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, ఆమోదయోగ్యమైన ఇతర డిమాండ్లను పరిష్కరించేందుకు నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తామని, వారి విలువైన సేవలు భవిష్యత్తులోనూ ప్రజలకు అందేలా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా జర్నలిజం ఎంతో పవిత్రమైనదని, ఒకప్పుడు జర్నలిస్టులకు ఎంతో విలువ ఉండేదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. స్వాతంత్ర్యద్యమంలో ఎన్నో పత్రికలు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు, స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగించడానికి ప్రధాన పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రతి పౌరుడు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేయగలుగుతున్నారన్నారు. మీడియాలో ఏదైనా వార్త వస్తే ప్రజల మనోభావాలపై ఎలాంటి ప్రభావం చూపుతోందో అనే విషయాన్ని ఆలోచించి జర్నలిస్టులు తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే పూర్వపరాలు పూర్తిగా తెలుసుకోకుండా తమ మీడియా సంస్థకే క్రెడిట్ రావాలని తప్పుడు వార్తలను వేగంగా వ్యాపింప చేస్తే ప్రజల్లో విశ్వాసం కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి నైతిక విలువలు దోహదపడతాయని మీడియాకు అవి అత్యంత ఆవశ్యకమన్నారు. ఏదైనా సంఘటనకు సంబంధించి ఆధారాలు లేకుండా పుకార్లను వ్యాపింప చేయడం వలన ప్రజలపై అది తీవ్రమైన ప్రభావాన్ని చూపి దుష్పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. జర్నలిస్టులు ఎవరికి భయపడకుండా, ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను రాయడం వలన ప్రభుత్వ పరిపాలన వ్యవస్థకు మేలు చేసిన వారవుతారన్నారు. దాంతో అధికార యంత్రాంగం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆస్కారమేర్పడుతుందన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకునే బాధ్యత తమపై ఉందని, వారి హక్కులను కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందని, ఫలితంగా ప్రజల్లో విలేకరులకు గౌరవం పెరుగుతుందన్నారు. సోషల్ మీడియా విస్తృతమైనప్పటికీ నిజాలను రాసే వారికే విలువ ఉంటుందని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులని, ఇక్కడి జర్నలిస్టులు సైతం ప్రజలకు మేలు చేసే వార్తా కథనాలు రాస్తూ బాధ్యతాయుతంగా పనిచేయడం సంతోషకరమన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు కాపాడేందుకు, ఐక్యతగా ఉండేందుకు తమ సంఘం ఎన్నో ఏళ్లుగా పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల వెల్ఫేర్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. ఈ మహాసభల్లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, మధు గౌడ్, శ్యామ్, బాలస్వామి, కన్నయ్య, ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఇతర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


టి యు డబ్ల్యూ జే మహాసభల్లో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు


మహాసభల్లో పాల్గొన్న జర్నలిస్టులు

# గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30(నమస్తే ఉదయం): 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి, కలెక్టర్ కార్యాలయం రావద్దని, వచ్చిన ఎటువంటి దరఖాస్తు లను స్వీకరించరని, దీనికి ప్రజలందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.



# ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటి సరఫరా

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు నవంబర్ 30(నమస్తే ఉదయం): కృషి డిఫెన్స్ కాలనీ వాసులకు మంచినీటి సరఫరాను ఆది వారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. పటాన్చెరు నియోజకవర్గ, డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసులకు మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటి సరఫరా అందిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అమరేందర్, శ్రీ రాములు, అరుణ్ బాబు, తదితరులున్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీ6 రిపోర్టర్ మంచర్ల నర్సింగ్‌రావును పరామర్శించిన జర్నలిస్టు సంఘం నాయకులు

రాజేంద్రనగర్, నవంబరు 30 (నమస్తే ఉదయం): అనారోగ్య సమస్యలతో శంషాబాద్ లోని లిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వీ6 రిపోర్టర్ మంచర్ల నర్సింగ్గావు ను ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పరామర్శించారు. టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డీ సలీమ్ పాషా లతో కలసి ఆయన మంచర్ల నర్సింగ్ రావు ను వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. యూనియన్ అన్ని


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న %ఎ%6 రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు ను పరామర్శిస్తున్న టీయు డబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డీ సలీమ్ పాష తదితరులు

వేళలలో అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిసెంబరు 3వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మంచర్ల నర్సింగ్ రావు సోదరులు, రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్ తో పాటు నర్సింగ్ రావు భార్యకు ధైర్యం చెప్పారు. మంచర్ల నర్సింగ్ రావు ను పరామర్శించిన వారిలో టీయుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు మేకల దామోదర్రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఎస్ మనోహర్, మహమూద్ అలీఖాన్, మహేందర్ గౌడ్, మధు, ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.


శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి

# రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజలు

### బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడిపూజ

కొత్తకోట, నవంబర్ 30(నమస్తే ఉదయం) మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన ఎం అశోక్ రెడ్డి గురుస్వామి 18వ సంవత్సరం శబరిమలై యాత్ర సందర్భంగా ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ అష్టాదశ పడిపూజ కార్యక్రమానికి మదనాపురం బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి అధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అశోక్ రెడ్డి గురుస్వామి , నరెందర్ రెడ్డి గురుస్వామి లను మాజీ సర్పంచ్ , మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి ఘనంగా సన్మానించారు..18వ సంవత్సరం పూర్తి అయిన గురుస్వామి చేతుల మీదుగా అశోక్ రెడ్డి గురుస్వామి కి అవభృత స్నానం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గురుస్వాములు ధూపం నాగరాజు గురుస్వామి ,ఉమ మహేశ్వర్ రెడ్డి గురుస్వామి, మణికంఠ రాజు గురుస్వామి, లక్ష్మి కాంత్ రెడ్డి గురుస్వామి, బాలకృష్ణ రెడ్డి గురుస్వామి, గ్రామ నాయకులు ఎం సత్యనారాయణ రెడ్డి, ఎం యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశామైన కాంగ్రెస్ నాయకులు

# కడవెండి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కోసం సమావేశం

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30(నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామం లో పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నూరీ రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను సేకరించారు. ప్రజా అభిప్రాయాల మేరకు త్వరలోనె కడవెండి సర్పంచ్ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. మిత్రపాక్షంగా సిపిఐ పార్టీ తో కలసి పనిచేస్తామన్నారు. ఈ సమావేశం లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రంరెడ్డి నరేందర్ రెడ్డి, పెద్ది రమేష్, జేరిపోతుల కిష్టయ్య, కొడగాని సోమనర్సయ్య, భాషిపాక ఎల్లయ్య, కసగాని యాదగిరి, రంగు శ్రీను, మైనాల మల్లాజీ, దరగాని లక్ష్మయ్య, బోనగిరి భాస్కర్, మైనాల కిష్టయ్య, రేషపల్లి కృష్ణ మూర్తి,గువ్వల ఎల్లయ్య, భాషిపాక అంజయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు సుడిగెల నరేష్, సిపిఐ నాయకులు బెజగం ఎల్లయ్య, ఎడ్ల సోమనారాయణ, రుద్రోజు ఉప్పలయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

# ధర్మపురం గ్రామంలో బిఆర్‌ఎస్‌కు భారీ షాక్

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30(నమస్తే ఉదయం): స్థానిక ఎన్నికల వేళ గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈ క్రమంలో జిల్లా లోని దేవరుప్పుల మండలం, ధర్మపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. ధర్మపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌కు క్రియాశీలకంగా పనిచేస్తున్న 20 మంది నాయకులు ఆదివారం పార్టీకి రాజీనామా చేసి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరికల సందర్భంగా ఝాన్సి రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన దిశలో పని చేస్తోందని, అందుకే తమ రాజకీయ ప్రయాణాన్ని కాంగ్రెస్ వైపు మళ్లించినట్లు తెలిపారు.గ్రామాల్లో కాంగ్రెస్ జోరు పెరుగుతుండగా, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున వదిలి కాంగ్రెస్ వైపు చూడటం ప్రస్తుత రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ధర్మపురం గ్రామంలో చోటుచేసుకున్న ఈ చేరికలతో స్థానిక ఎన్నికల వాతావరణం మరింత ఊపందుకుంది. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డౌపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలు






## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, నవంబర్ 30(నమస్తే ఉదయం): రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్ చెరు వేదికగా మారింది. సంగారెడ్డి జిల్లాపటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న 44వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా అండర్ 14 బాలుర, బాలికల ఖోఖో క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు నిలవబోతోందని ఆయన తెలిపారు. అనంతరం అండర్ 14 బాలుర విభాగంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో, రంగారెడ్డి జిల్లా జట్టు రెండవ స్థానంలో, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి. అండర్ 14 బాలికల విభాగంలో ఆదిలాబాద్ ప్రథమ స్థానంలో మహబూబ్నగర్ రెండవ స్థానంలో, నల్గొండ మూడవ స్థానంలో నిలిచాయి. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సొంత నిధులతో ఉచిత వసతి, భోజనం, బహుమతులు అందజేశారు

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



## దర్శించుకున్న కాట దంపతులు

పటాన్ చెరు నవంబర్ 30(నమస్తే ఉదయం): అయ్యప్ప స్వామి కృపతో అందరికీ సంతోషం,సమృద్ధి కలగాలని కోరుకున్నట్లు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు చెప్పారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామి వారి భక్తి గీతాలు అందరినీ భక్తి పారవశ్యం లో నింపాయి.

# ఉపాధ్యాయురాలు గౌని అరుంధతి పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానం



గౌని అరుంధతిని సన్మానిస్తున్న స్నేహితులు



పెబ్బేరు మండల కేంద్రంలో చదివిన 1980-1981 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు

## 1980-1981 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెబ్బేర్, నవంబర్ 30(నమస్తే ఉదయం) ఉపాధ్యాయురాలుగా పనిచేసే పదవి విరమణ చేసిన సందర్భంగా గౌని అరుంధతి ని 1980-1981 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం పెబ్బేర్ మండలం తోమాల పల్లి గ్రామంలోని గౌని బుచ్చారెడ్డి తోటలో పెబ్బేర్ హై స్కూల్ 10 %వ్త్ర% క్లాస్ 1980-81 బ్యాచ్ లో పదవ తరగతి చదివిన స్నేహితులు కలిసి టీచర్ గౌని అరుంధతి రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొని అందరు కలిసి సత్కరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# మయూర అకాడమీ 8వ వార్షికోత్సవంలో ఘనంగా "నాట్య పరంపర 2025"





**రవీంద్ర భారతి, నవంబర్ 30(నమస్తే ఉదయం)**

నగరంలోని రవీంద్రభారతిలో ఆదివారం నాట్య పరంపర 2025 ఘనంగా జరిగింది. ఆయోజకులు నాట్య మయూర కూచిపూడి డాన్స్ అకాడమీ( హైదరాబాద్) రవీంద్రభారతిలో నాట్య మయూర అకాడమీ 8వ వార్షికోత్సవం "నాట్య పరంపర 2025" ఘనంగా నిర్వహించారు .కళాభిమానులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం కార్యక్రమం "గురు-శిష్య పరంపర" అనే అంశంతో కొనసాగింది. భారతీయ శాస్త్రీయ కళలలో కీలకమైన గురు సంప్రదాయాన్ని, తరతరాలకు చేరే జ్ఞాన సరస్వ తిని ఈ కార్య క్రమం ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్డా. మంజుల అనాంగాని , కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి , డాక్టర్ మద్దాలి ఉషా గాయత్రి , సంస్కృతి శాఖ డైరెక్టర్ డాక్టర్ అనుగూల నరసింహరావు, కళాకారులు పాల్గొన్నారు.



శేఖర్ యాదవ్..



రాహుల్ గాంధీ తో శేఖర్ యాదవ్

# నర్ఖూడ గ్రామ సర్పంచ్‌గా శేఖర్ యాదవ్ గెలుపు ఖాయం

శంషాబాద్, నవంబరు 30 (నమస్తే ఉదయం) : నర్ఖూడ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేస్తున్న శేఖర్ యాదవ్ గెలుపు ఖాయమని ఆ గ్రామంలోని మెజారిటీ ప్రజలు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న పది సంవత్సరాలలో అటు పార్టీ కోసం, ఇటు ప్రజల సమస్యల కోసం శేఖర్ యాదవ్ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ లోని మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్ లతో సంబంధాలు కలిగి ఉన్న శేఖర్ యాదవ్ గెలిస్తే నర్ఖూడ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని అంటున్నారు. ప్రభుత్వ పథకాలు, గ్రామాభివృద్ధి చెందాలంటే శేఖర్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిందే అని అంటున్నారు.



నర్కుడ గ్రామంలో నాయకులు, ప్రజలతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# గడ్డం శేఖర్ యాదవ్‌ను గెలిపించండి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### నర్కుడ గ్రామ ప్రజల ను కోరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, నవంబర్ 30(నమస్తే ఉదయం) నర్కుడ గ్రామ సర్పంచ్ గా గడ్డం శేఖర్ యాదవ్ ను గెలిపించండి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ గ్రామ ప్రజలను కోరారు. ఆదివారం కాంగ్రెస్ బలపరిచిన శేఖర్ యాదవ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తుండటంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు, దొడల వెంకటేష్ గౌడ్, చంద్రారెడ్డి, బండి గోపాల్ లతో కలిసి గ్రామస్తుల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... శేఖర్ యాదవ్ అందరినీ కలుపుకొని పోయే యువ రాజకీయ నాయకుడు అని అందర్నీ సోదర భావంతో అక్కున చేర్చుకుని ప్రతి సమస్యకు పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తున్నారన్నారు. గ్రామ అభివృద్ధి కోసం శేఖర్ యాదవ్ నిరంతరం గతంలో కృషి చేశారని సర్పంచిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రజలకు సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గడ్డం సంపత్ యాదవ్, మాంచ గణేష్ యాదవ్, అనంత వినోద్ కుమార్, గడ్డం సందీప్ యాదవ్, నీరటి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య పరిరక్షణపై అవగాహన అవసరం

## ఎమ్మెల్యే హరీష్ రావు

పటాన్ చెరు నవంబర్ 30(నమస్తే ఉదయం): ఆధునిక కాలంలో ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మాజీ మంత్రి టి హరీష్ రావు అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్ పూర్ మున్సిపల్ ప్రాంతానికి చెందిన రాఘవేంద్ర కాలనీలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన కల్ట్ ఫిట్‌నెస్ జిమ్‌ను మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్థానిక యువత ఫిట్‌నెస్‌పై ఆసక్తి పెంచుకోవడం అభినందనీయం అని, భవిష్యత్తులో ఇలాంటి ఆరోగ్యకారక వసతుల పెంపు కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రత, క్రీడల ప్రోత్సాహం తమ ప్రాధాన్యతలలో ఒకటని చెప్పారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ%-%ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కాగా కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, జిమ్ నిర్వాహకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫైనాన్షియర్ వేధింపులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య

బుద్వేల్, నవంబరు 30 (నమస్తే ఉదయం): ఫైనాన్షియర్ వేధింపులు తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మైలార్దేవపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి........శాస్త్రీపురం డైమండ్ హిల్స్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ ఇమ్రాన్ (38) పాత సోఫాలు కొని విక్రయిస్తుంటాడు. షేర్ మార్కెట్ లో డబ్బులు కూడా పెడుతుంటాడు. అలా పెట్టి ఆర్థికంగా నష్టపోయాడు. ఫైనాన్షియర్ల దగ్గర డబ్బులు తీసుకుని వ్యాపారం చేసే షేక్ ఇమ్రాన్ నష్టపోవడంతో ఫైనాన్షియర్లకు డబ్బులు చెల్లించలేకపోయాడు. నాంపల్లి కి చెందిన ఫైనాన్షియర్లు జహంగీర్, సోహెల్ లు డబ్బులు తీసుకోవడం, తిరిగి ఇవ్వక పోవడంతో వారు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తేవడం సాగారు. వారి వేదింపులు తట్టుకోలేక షేక్ ఇమ్రాన్ శనివారం రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రిజ్వాన బేగం ఏర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మైలార్ దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733